# పుస్తక సమీక్ష

పుస్తకాలను మించిన ఉత్తమ స్నేహితులు లేరు

## మంచిని కోరుకునే కథలు




**మనం** మంచి చేస్తే మంచే జరుగుతుంది. ఆ మంచి మనకే జరగవచ్చు, లేదంటే సమాజంలో పదిమందికీ మేలు చేసేదిగా ఉండొచ్చు. ఎంతోకొంత మంచి అనేది తప్పకుండా జరుగుతుంది. పెద్దింటి అశోక్ కుమార్ తాజా కథా సంకలనం 'విత్తనం'లోని విత్తనం కథ ఇదే సందేశాన్ని ఇస్తుంది. ఇందులో మరో కథ 'దూరం' మత రాజకీయాల కల్మషత్వం ప్రజల జీవితాల్ని ఎంత కల్లోలానికి గురిచేస్తుందనే ఇతివృత్తంతో నడుస్తుంది. ఇక 'ఏకగ్రీవం' కథ రాజకీయాలు డబ్బుమయమైపోతే ప్రజాస్వామ్యం, ఓటుహక్కు ఎంత పరిహాసానికి గురవుతాయో కండ్లు తెరిపిస్తుంది. ఓటుహక్కు అమూల్యమైందని, దాన్ని డబ్బుకు అమ్ముకోకూడదనే సందేశం ఈ కథలో ప్రధానంగా కనిపిస్తుంది. సమాజంలో సంస్కరణ అంత సులువుగా జరగదు. ఒక్కరితో మొదలవుతుంది. ఒక్కరు ఇద్దరవుతారు. ఇద్దరు నలుగురవుతారు. చివరికి ఎక్కడో ఒకచోట మార్పు తప్పకుండా వస్తుందనే సందేశాన్ని 'ఉల్లిపూసలు' కథ చాటుతుంది. మహిళల జీవితాల విషయంలో నిర్ణయాధికారం వాళ్లదే అని ఈ కథ స్పష్టం చేస్తుంది. ప్రతీది రాజకీయమయమైన దగ్గర సామాన్యుడి పరిస్థితి ఎలా ఉంటుందో 'సహగమనం' కథ చిత్రిస్తుంది. అక్క కాపురం నిలబెట్టడాన్ని తన బాధ్యతగా తీసుకున్న తమ్ముడు ఏం చేశాడనేది 'విక్కీ' కథ వెల్లడిస్తుంది. అయితే, కథ ముగింపులో తండ్రి బాధ్యతగా మెలుగుతాడా అనేది ప్రశ్నగా మిగులుతుంది. కథ ఉద్దేశాన్ని బట్టి పాఠకుడు మంచి జరుగుతుందనే ఆశించాలి. 'విత్తనం' కథలో రచయిత పేర్కొన్నట్టు ఈ సంకలనంలోని కథలు బాధ్యత కలిగిన సమాజాన్ని కోరుకుంటాయి.

### విత్తనం

**రచన:** పెద్దింటి అశోక్ కుమార్
**పేజీలు:** 147; **ధర:** రూ. 150
**ప్రచురణ:** బోధి పబ్లికేషన్
**ప్రతులకు:** ఫోన్: 94416 72428

## బుక్ షెల్ఫ్

### ప్రియాంగన

**రచన:** గాలి నాసరరెడ్డి
**పేజీలు:** 55;
**ధర:** రూ. 50
**ప్రచురణ:** దూపాడు ప్రచురణలు
**ప్రతులకు:** నవోదయ బుక్ హౌజ్, విశాలాంధ్ర బుక్ హౌజ్




### విజయ దీపిక

**రచన:** భాస్కర్ గుప్తా
**పేజీలు:** 365;
**ధర:** రూ. 730
**ప్రచురణ:** మిత్రా పబ్లికేషన్స్
**ప్రతులకు:** ఫోన్: 81439 98928




### ఆజాదీ

**రచన:** కరిపె రాజ్‌కుమార్
**పేజీలు:** 168;
**ధర:** రూ. 150
**ప్రతులకు:** ఫోన్: 81251 44729




# హెల్త్ బిట్స్



## శక్తిని నిలుపుకొందాం ఇలా..!

పనిభారం, ఎదుటివారికి మాటివ్వడం, వ్యక్తిగత సంబంధాల్లో భావోద్వేగాలకు పోవడం మొదలైన వాటి వల్ల ఏదో ఒక పనిలో తల మునకలవడం, ఇతర ప్రదేశాలకు ప్రయాణాలు మొదలైన వాటి కారణంగా మనం అప్పుడప్పుడు నిస్త్రాణకు గురవుతాం. అలసిపోతాం. ఈ సమస్య నుంచి బయటపడటానికి, మన శక్తిని నిలిపి ఉంచుకోవడానికి నిపుణులు కొన్ని మార్గాలు సూచిస్తున్నారు. అవి... మనకు అంత ప్రధానం కాని పనులు, ఆహ్వానాలను సున్నితంగా తిరస్కరించాలి, ప్రతికూల ఆలోచనలు ఉన్నవారికి దూరంగా ఉండాలి, ధ్యానం చేయాలి, మనల్ని ప్రశాంతంగా ఉంచే సానుకూల వాతావరణం సృష్టించుకోవాలి, మన గురించి మనం శ్రద్ధచూపాలి, మన శక్తిని మనకు తెలియకుండానే హరించివేసే స్మార్ట్‌ఫోన్లకు విరామం ప్రకటించాలి.

## నగర జీవులకు కాలుష్యం కాటు

భారతదేశంలోని అతిపెద్ద, అధిక కాలుష్యం కలిగిన పది మహానగరాల్లో రోజువారీగా సంభవించే మరణాల్లో 7.2 శాతం కేసులు గాలిలో పార్టిక్యులేట్ మ్యాటర్ (పీఎం) 2.5 రేణువులు అధిక స్థాయిలో ఉండటం వల్ల కలుగుతున్నాయట. ద లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనాన్ని ఓ అంతర్జాతీయ పరిశోధక బృందం, బనారస్ హిందూ విశ్వవిద్యాలయం, న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ క్రానిక్ డిసీజ్ కంట్రోల్ శాస్త్రవేత్తలతో కలిసి నిర్వహించింది. శాస్త్రవేత్తల అధ్యయనం ప్రకారం 2008– 2019 సంవత్సరాల మధ్య కాలంలో పది భారతీయ నగరాల్లో పీఎం 2.5 కాలుష్యం కారణంగా జరిగిన రోజువారీ మరణాల సంఖ్య రమారమి 36 లక్షలు. ఈ నగరాల జాబితాలో హైదరాబాద్ కూడా ఉండటం గమనార్హం.

(...13వ పేజీ తరువాయి)

**అది ఎవరు?**

## సమాధానం:

ఏదైనా హత్య జరిగినప్పుడు కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు కుటుంబసభ్యులను కూడా అనుమానితులుగానే చూస్తారు. సుధ కేసు విషయంలోనూ గౌతమ్‌ను ఇన్‌స్పెక్టర్ అలాగే చూశాడు. అందుకే, హత్య ఎక్కడ జరిగిందన్న విషయం చెప్పకుండా ''మీ భార్యను ఎవరో హత్య చేశారు. వెంటనే పోలీస్ స్టేషన్‌కి రండి'' అని మాత్రమే కానిస్టేబుల్‌తో గౌతమ్‌కి ఫోన్‌లో చెప్పించాడు. ఏ పోలీస్ స్టేషన్‌కి రావాలో మాత్రం చెప్పలేదు. ఒకవేళ, గౌతమ్ ఏ తప్పూ చేయకపోతే, 'ఎక్కడ హత్య జరిగింది? ఏ పోలీస్‌స్టేషన్‌కు రావాలి?' అనే విషయాలు ఆరా తీసేవాడు. కానీ అలా జరుగలేదు. కానిస్టేబుల్ ఫోన్ పెట్టేసినవెంటనే సరాసరి హత్య జరిగిన పరిధిలోని పోలీస్ స్టేషన్‌కి గౌతమ్ వెళ్లాడు. దీంతో దొరికిపోయాడు. ఆఫీసులో కొత్తగా పరిచయమైన అమ్మాయి కోసమే గౌతమ్ ఈ ఘాతుకానికి పాల్పడినట్టు తర్వాతి విచారణలో వెల్లడైంది.